# గాలికి సంకెళ్లు




రామకృష్ణ భరద్వాజ

రవి సరదాగా గాలిపటాన్నెగరేస్తున్నాడు...
దేవి కిటికీలోంచి చూస్తూంది...
రవి చుట్టూ చేరిన పిల్లలు కేరింతలు కొడుతున్నారు.
వారి ఆనందానికి దేవి తన్మయమౌతూంది...
గాలిపటం పైపైకి పోతూంది...
అదింకా పైకి పోవాలనుకుంటూంది.

తననెవరూ పైకి పోనీయకుండా వెనక్కిలాగుతున్నారను కుంటూంది. తనకీ వారికీ మధ్యలో ఈ సన్ననిదారమెందుకో... తన దారాన్ని విడిపించుకుని —హాయిగా వేగంగా వీచే ఆ గాలితో పోటీపడి —ఆ సుడులతో తేలిపోవాలనుంది.

కాని ఎలా? తననాదారం పోనివ్వదు... మిగిలిన పిల్లలు తమగాలి పటాన్ని కూడా రవితో పోటీగా ఎగరేస్తున్నారు.




వారిలో వారికి పోటీ పెరుగుతూంది. ఓట్లకోసం రాజకీయ నాయకుల్లా!! దేవికి ఆనందంతో పాటు ఆందోళన ప్రారంభమైంది. రవిలో పెరుగుతున్న ఈ పంతం ఏ ప్రమాదాన్ని తెస్తుందో అని... ఆ గాలి పటానికేమైనా అయితే? దాని దారం తెగిపోయి అది ఏ చెట్టుకొమ్మకో —ఏ కరెంటు తీగకో తగులుకుని చిక్కుపడిపోతే... దాని కోసం రవిపడే బాధనీ —దాన్ని తిరిగి దక్కించుకోవాలని అతను పడే తాపత్రయాన్ని —తను సహించలేదు...!.

ఈ సంఘర్షణలో అతనికేమైనా జరిగితే — తనకి పడే శిక్షనీ అనుభవించలేరు...

రవి శేషుకి ముద్దు బిడ్డ!

శేషు —లీలల ప్రేమ ఫలం!!

శేషు బ్యాంకులో ఆఫీసరు.

తనతో పనిచేస్తున్నే లీలని ప్రేమించాడు.

పెళ్లి చేసుకోవాలనుకున్నారు.

ఇంతలోనే రవి ఆమె కడుపులో చోటు చేసుకున్నాడు

పెళ్లి వాయిదా పడింది.

రవి భూమిమీద పడ్డాడు.

ఆమె కన్ను మూసింది. స్కూటర్ యాక్సిడెంట్‌లో...

రవిలో శేషు లీలని చూసుకుంటున్నాడు.

అతను శేషుని పెంచిపెద్దచెయ్యాలి.

అతనికో మనిషి సాయం కావాలి.

లీల చెల్లెలు దేవి అతని మనస్సులో మెదిలింది.

ఆమె అందుకంగీకరిస్తుందా —

ఆమెకింకా డిగ్రీ పూర్తికాలేదు. ఆమె తన తల్లితోనే ఉంటోంది.

శేషుకి తన వంక మెరవరూలేరు.

దేవినీ, ఆమె తల్లినీ తనతోనే ఉండిపొమ్మాన్నాడు —బాబుని చూసుకుంటూ —వారందుకిష్టపడలేదు.

వారికి తమ ఇల్లుంది. ఆ అద్దెల మీద వారు కాలక్షేపం చేస్తున్నారు. బాబుని తమతో ఉంచుటామన్నారు. అది శేషు కిష్టంలేదు. చివరికి దేవిని శేషు దగ్గరుంచడానికికామె తల్లి అంగీకరించింది.

బాబుకోసం —

అందుకు మరో కారణం కూడా ఉంది.

ఈ మిషగా ఆమె లీలస్థానాన్ని ఆక్రమించవచ్చు...

అయితే అది దేవికి నచ్చలేదు.

ఆమె మనస్సు మురళి చుట్టూ తిరుగుతూంది....

అతనామెనాకర్షించాడు.

అక్క పెళ్లి కాగానే తను మురళిని చేసుకోవాలనుకుంది. ఇప్పుడామెకి మురళిని కలుసుకోవడమే కుదురడంలేదు. మురళి అందంగా ఉంటాడు. అతనిదీ మంచి ఉద్యోగమే. వీరి ప్రేమ వ్యవహారం ఆమె తల్లికిష్టంలేదు.

అతను తమ కులం కాదు.

అతను ధనవంతుడు కూడా!

అతను దేవిని బాగా చూస్తాడన్న నమ్మకం ఆమెకి లేదు.

ఆమెని శేషు ఇంట్లో ఉంచడం వల్ల ఈ సమస్య పరిష్కరించ బడుతుంది.

అయితే శేషు దేవిని పెళ్లి చేసుకుంటాడా?

ఇప్పుడామె బెంగ అంతా దేవి గురించే!

శేషు ఆమె పూర్తి బాధ్యతవహిస్తానన్నాడు.

ఆమెని పైకి చదివిస్తానన్నాడు.

ఆమెనెన్నడో దూరంగా ఉంటున్న తండ్రిలేని లోటు రానివ్వనన్నాడు.

ఆమె పెళ్లి గురించి తొందరపడవద్దన్నాడు.

ఆమె తొందరపడడం మానేసింది.

ఆ తల్లీ కూతుళ్లకేలోటూ లేకుండా శేషు చూస్తున్నాడు.

ఎలగైనా దేవిని శేషు పెళ్లి చేసుకుంటాడని ఆ తల్లి ఆశ!

దేవికి శేషు స్వయంగా చదువుచెప్తున్నాడు.

ఇప్పుడామె పనల్లా —చదువు —రవి పెంపకం —వాళ్లకి వండిపెట్టడం —అ ఇంటిని కాపలా కాయడం —కుక్కపిల్లని కూడా!

ఇంట్లో కాలక్షేపానికి కలర్ టీవీ, వార్తాపత్రికలు —కథల పుస్తకాలు. కుట్టు మిషను —ఫోను, ఎవర్ని చూసినా మోరిగే పామేరిన్..

రవినీ —ఆ కుక్కపిల్లనీ వదిలి ఆమె ఎక్కడికీ కదలడానికి లేదు.

శేషు కదలనివ్వడు.

మూడ్ బావుంటే —తనే స్కూటరు మీద దేవినీ —రవినీ బయటికి తీసుకువెడతాడు.

అప్పుడప్పుడు కుక్కపిల్లని కూడా!

దేవికీ నేస్తాలున్నారు. తనతో చిన్నప్పుడు చదువుకున్న అమ్మాయిలు..

వారిలో చాలామందికి పెళ్లయి పిల్లలు పుట్టారు.

వారైనా —తన తల్లైనా —అప్పుడప్పుడు ఆమెకి ఫోన్ చేస్తారు. వాళ్లనెప్పుడైనా తన ఇంటికి రమ్మనే ధైర్యం, అవకాశం దేవికి లేదు.

ఆ విధంగా ఎవరూ రావడం శేషుకి నచ్చదు.

తనెవరికీ ఫోన్ చెయ్యడం కుదరదు... ఆ ఫోనుకి తాళం ఉంది.

తనకి డిగ్రీ పూర్తి కావాలి... మంచి ఉద్యోగంలో చేరాలి.

అప్పుడే తన తల్లి ముఖంలో వికాసం —అని ఆమె 'భ్రమ'



శేషు తనని బాగానే చూసుకుంటున్నాడు.

అయితే అక్కస్థానాన్ని తనాక్రమించుకోగ లదా!

ఆ నమ్మకం కలగడం లేదు. అతనికింకా తను చిన్న పిల్లే!

అతనూ తనకి దూరంగానే ఉంటున్నాడు... అందుకే!

అతన్ని పెళ్లాడాలని తనూ పూర్తిగా అనుకోవ డం లేదు...

మరి మురళినెలా అందుకోవడం?

రవితో పిల్లలింకా గాలిపటాలాడుతూనే ఉన్నారు...

దూరంగా చిలకజోస్యం చెప్పే ఒక జ్యోతి ష్కుడు గోనెపట్టా పరుచుకుని దుకాణం మొద లుపెట్టాడు.

ఎవరెవరో వస్తున్నారు —చిలకజోస్యం కోసం!

అతనాచిలకని పంజరంలోంచిబయటికి తీస్తు న్నాడు. అదివచ్చి చీటీ తీసిచ్చి మళ్ళీ పంజరం లోకి వెళ్లిపోతూంది.

అది అతని వృత్తి! లేదా వ్యాపారం!...

ఆచిలకకి ఆహారం బాగానే లభిస్తుంది.

దానికి పంజరమే బావుంది కాబోలు!...

తనకీ దాని బతుక్కీ తేడా ఏమీ దేవికి కనిపిం చడం లేదు...

ఆచిలక పంజరంలో క్షేమంగా ఉంది...

తనూ ఆ ఇంట్లో భద్రంగానే ఉంది...

దానికి అన్ని సుఖాలూ ఉన్నాయి... అన్ని అవసరాలూ తీరుతున్నాయి...

తనకీ అంతే!...

ఎదురింటి జామి చెట్టుమీద మరో చిలక జామ పండు నారగిస్తుంది. దానివంక పంజరంలో చిలక ఆశగా చూస్తుంది అప్పుడప్పుడు... పోస్ట్ వచ్చింది. తన పేరుతోనే కవరు.

దేవి ఆ కవరు విప్పింది.

తనని ఇంటర్వ్యూ కి రమ్మంటూ ఒక ప్రయి వేటు కంపెనీ వారు పంపిన కాల్ లెటర్!

తనకా ఇంటర్వ్యూకి వెళ్ళాలనుంది... అమ్మ కూడా సంతోషిస్తుంది...

ఫోన్ మోగింది దేవి లేచిఫోనందుకుంది...



భార్య : ఏమండీ మీ కంపెనీ హెయిర్ ఆయిల్ ప్రకటనలో మోడల్‌గా పని చేస్తున్న అమ్మాయి జుత్తు భలే ఉంగరాలు ఉంగరాలుగా ఉంటుంది.

భర్త : అది ఆ అమ్మాయి నిజం జుత్తు కాదు! వెర్రిమొగమా! అవి ఓ ఫారిన్‌విగ్! ఈ రహస్యం ఎవరికీ చెప్పక కొంపలంటు కుంమటాయి.

'బాబెలా ఉన్నాడు.' శేషు... ఆమె గుండెల్లో ఏదో భయం... 'ఆడుకుంటున్నాడు' ఆమె...

'నేను మరో అరగంటలో బయలుదేరివస్తు న్నాను... బాబునెక్కడికీ వెళ్ళనివ్వకు. ఆఫీ సులో ఇంకా కొంచెం పనుంది'...

'అలాగే... దేవి చేతులు వణుకుతున్నాయి...

ఫోను పెట్టేసి గుమ్మంలోకి వచ్చి చూసింది...

రవింకా ఆడుకుంటున్నాడు...

పామేరిన్ మొక్కల చాటున తిరుగుతోంది. దేనికోసమో!

మళ్ళీ ఫోన్ మోగింది...

దేవి ఫోనందుకుంది...

'మురళి హియర్!...'

'మురళీ! ఆమె గొంతు తడబడుతూంది...

నీతో ఎప్పుడెక్కడకలిసి మాట్లాడవచ్చు'

''తెలీదు భయంగా ఉంది' ఆమె బుగ్గలమీద చిరుచెమటలు...

భయమెందుకు?... అతను నిన్ను పెళ్ళి చేసు కుంటాడనే అనుకుంటున్నావా?...

'ఏమో?' భయంగా గేటువంక చూస్తూ!...

'ఆ నమ్మకం నీకుందా?'

'అతనితో మాట్లాడ్డమంటేనే భయం! గొంతులో ఆర్ద్రత...

''మరి నువ్వక్కడుండాల్సిన అవసరమే మిటి?'

'బాబుకోసం!' అసంతృప్తి...

ఆ బాబుకోసమేనా నువ్వతన్ని పెళ్ళిచేసుకో వచ్చుకదా!'

'కుదరదు అతనింకా అక్కని మర్చిపోలేకపో తున్నాడు... అయినా నాకిష్టం లేదు'... నిశ్చ యం...

'అతనింకెవర్నీ పెళ్ళి చేసుకోడా?'

''తెలీదు' తనింకఫోను పెట్టేస్తే...

'మన పెళ్ళి అతని కభ్యంతరమా?'

'ఆ!'

'అర్థం లేదు. అతన నీ జీవితాన్ని పాడుచేస్తు న్నాడు.''

''అతను నాకు చాలా దూరంగానే ఉంటు న్నాడు'

'అయితే నువ్వక్కడ కేవలం బాబుకి ఆయాగా ఉంటున్నావు'

'నువ్వెలా అనుకున్నాసరే?'

'నేను మరోదారి చూసుకోవా?...'

'వద్దు నిన్ను నేను ప్రేమిస్తున్నాను' మెల్లిగా!

''మరి మనం పెళ్ళి చేసుకోవచ్చుకదా!'

''ఎలా? భయం!

''నువ్వు వెంటనే బయలుదేరి నా రూంకి వచ్చెయ్యి'

'భయంవేస్తూంది. ఫోన్ పెట్టెయ్యి అతను వచ్చేస్తాడు'...

'మరి నువ్వు వస్తున్నావా!'

'....' ఫోన్ పెట్టేసింది...

జామి చెట్టుమీదున్న చిలక పంజరం దగ్గిరగా గోడమీద వాలింది... ... ...

నా గాలిపటం తెగిపోయింది పిన్నీ!' రవి ఏడుస్తూ లోపలికి వచ్చాడు.

'పిన్నీ!పిన్నీ!... 'పిన్నికోసం వెదికాడు.

సోఫాలో ఏడుస్తూ కూచున్నాడు...

గేటు ముందు శేషు స్కూటరాగింది...

పామేరిన్ గేటే దగ్గరికి వచ్చింది...

రవి ఏడుస్తూ వెళ్ళి తండ్రిని కౌగిలించుకు న్నాడు...

జోస్యంచెప్పే చిలకరెక్కలు విప్పుకుని ఎగిరి పోయింది... అతను చీటీకోసం తలుపు తెరవ గానే!!!...

ఏపేషెంట్ : నా మతిమరుపు రోగం తగ్గి నట్లే తగ్గి మళ్ళీ వస్తూ ఉంది!!

డాక్టర్ : భలే పేషెంటువోయ్ ఇంతకూ ఏం జరిగిందేమిటి?

పేషెంట్ : నిన్నరాత్రి బీసెంట్ రోడ్డులో మీరేననుకుని ఎవరో దారిన పోయే దాన య్యకు మీకుఇవ్వాల్సిన ఫీజు ఆయనకి చ్చేశా.

